ప్రత్యామ్నాయ దారి చూపించండి

- ఏటా రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులతో ప్రయాణికుల ఇక్కట్లు
- గేటు మూసి ఉండడంతో తప్పని తిప్పలు
- తమ సమస్య పరిష్కరించాలని వాహనదారుల వినతి



రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనుల కోసం తవ్వకాలు, మూసి ఉన్న గేట్

రామగుండం: ఏటా రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులతో ప్రయాణికులు విసిగి పోతున్నారు. ఏకంగా నాలుగైదు రోజులు గేటు మూసివేస్తున్నారు. కనీసం ప్రత్యామ్నాయ రహదారి లేకపోవడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఈ బాధలు తమకు తప్పేదెన్నడు అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుందనపల్లి (ఎల్‌సీ–49)కి మాత్రమే అత్యధిక రైల్వే ట్రాక్స్‌తో పాటు రైల్వేగేటు ఉంది. ఇందులో గ్రాండ్ రూట్ ప్రధాన రైల్వేట్రాక్స్ మూడు, ఒకటి ఇంధన నిల్వల డిపోలకు వెళ్లే మార్గం. మరొకటి ప్రధాన రైల్వే ట్రాక్ నుంచి నేరుగా గోదావరిఖని బొగ్గు గనులకు వెళ్లే మార్గం. ఏకంగా ఐదు రైల్వేలైన్లకు మూడు గేట్లు ఏర్పాటు చేయడంతో అనుక్షణం వివిధ రూట్లతో రాకపోకలు సాగించే రైళ్లతో తరచూ రైల్వేగేటు వేసి ఉంటోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనుల పేరుతో నాలుగైదు రోజులు గేటు మూసివేస్తున్నారు. కనీసం ప్రత్యామ్నాయ రహదారి లేకపోవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి సుదూర ప్రాంతాలకు వెళ్లే రైల్వే ప్రయాణికులు కుందనపల్లి రైల్వే గేటు మీదుగా ప్రయాణం సాగిస్తున్నారు. గేటు మూసివేసి ఉండడంతో అదనంగా ఐదు కిలోమీటర్లు తిరిగి రావాల్సిన దుస్థితి నెలకొంది. మొగల్‌పహాడ్, కుందనపల్లి గ్రామాల మధ్య స్వల్ప దూరం ఉన్నప్పటికీ గేటు మూసి ఉంచడంతో నాలుగైదు కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

రైల్వేగేటుతో ప్రజలకు తీవ్ర అంతరాయం..

ఐదు రైల్వేలైన్లు ఉండడంతో పాటు ప్రధాన మార్గంలో ప్రతీరోజు రైళ్ల రాకపోకలతో కనీసం పది నిమిషాలు కూడా గేటు తెరిచి ఉంచే పరిస్థితి లేదు. రైల్వేశాఖకు రామగుండం రైల్వేస్టేషన్ నుంచి రూ.కోట్ల ఆదాయం సమకూరుతున్నప్పటికీ కనీసం భూగర్భ వంతెన నిర్మించకపోవడం గమనార్హం. మూడేళ్ల క్రితమే ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నప్పటికీ సాంకేతిక కారణాలతో అడుగు ముందుకు పడలేదు.



జూలపల్లి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతి మాత విగ్రం చేయించిన దాత రంగులు వేయక రెండేళ్లు గడిచిపోయింది. చదువుల తల్లికి రంగులు వేసి తుది రూపును తీసుకువచ్చి ఆవిష్కరించాలని గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



ధనుష్, శివరాం

సుల్తానాబాద్: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ధనుష్, శివరాం ఎంపికై నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలిపారు. శుక్రవారం విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ అభినందించారు. 4న రామగిరి మండలం సెంటినరీకాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో జరిగిన సబ్ జూనియర్స్ నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



కాల్వశ్రీరాంపూర్: స్థానిక పాండవులగుట్టపై చేపట్టే అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు శుక్రవారం టెంకాయ కొట్టి భూమిపూజ చేశారు. మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు లంక సదయ్య, వంగళ తిరుపతిరెడ్డి, అయ్యప్ప భక్తులు, వేద విద్యార్థులు పాల్గొన్నారు.

హోమం, ప్రత్యేక పూజలు



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని మార్కండేయకాలనీలో ఉన్న శ్రీధర్మశాస్త్ర గోశాలలో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం హోమం నిర్వహించారు. గోశాల ఫౌండర్ చైర్మన్ సూర్య దంపతులు పాల్గొన్నారు.

సదర్ సమ్మేళనం విజయవంతం చేయాలి

ఓదెల: పెద్దపల్లిలో ఈనెల 10న సాయంత్రం జరిగే సదర్ సమ్మేళనం విజయవంతం చేయాలని యాదవ సంఘం మండలం అధ్యక్షుడు కావటి రాజు కోరారు. ఓదెలలో సదర్ సమ్మేళనం కరపత్రాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. మొట్టమొదటిసారిగా పెద్దపల్లిలో సదర్ సమ్మేళనం నిర్వహిస్తున్నామని, యాదవ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. బాయమ్మపల్లె మాజీ సర్పంచ్ తొల్సూరి కొమురయ్యయాదవ్, నాయకులు సామ శంకర్, బండారి శ్రీనుయాదవ్, రాసాల వెంకటేశ్, సతీశ్‌యాదవ్ పాల్గొన్నారు.

కోరుకంటి చందర్‌ను విమర్శిస్తే ఊరుకోం

గోదావరిఖని: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను విమర్శిస్తే ఊరుకోబోమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల్లో మాజీ ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చె వేణు, మెతుకు దేవరాజ్, జక్కుల తిరుపతి, శ్రావణ్, శ్రీనివాస్, గాదెం విజయ, గుంపుల లక్ష్మి, సతీశ్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



కుట్టుమిషన్ అందజేస్తున్న క్లబ్ సభ్యులు

ధర్మారం: మండలంలోని సాయంపేటలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని నిరుపేద మహిళకు కుట్టు మిషన్, పేద రైతుకు చార్జింగ్ ఎలక్ట్రిక్ స్ప్రే పంపు, విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. గ్రామానికి చెందిన నిరుపేద మహిళ ప్రమీలకు కుట్టుమిషన్, గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన తాండ్ర తిరుపతిగౌడ్‌కు చార్జింగ్ ఎలక్ట్రికల్ స్ప్రే పంపు అందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి, కార్యదర్శి ఎండీ ముజాహిద్, కోశాధికారి కట్ట రమేశ్, క్లబ్ సభ్యులు చంద్రకాంత్‌రెడ్డి, దయానంద్, మాజీ ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, విద్యాకమిటీ చైర్మన్ ప్రమీల పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టసుఖాల్లో వెన్నంటే ఉంటా



రక్తదానం చేస్తున్న వారికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: కార్యకర్తల కష్టసుఖాల్లో వెన్నంటే ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలోని రోడ్లు భవనాలశాఖ అతిథి గృహంలో శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు అండగా నిలవడమే కాకుండా తన వెంట నడిచిన వారికి అందుబాటులో ఉండి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. 120 మంది కాంగ్రెస్ అభిమానులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, అబ్బయ్యగౌడ్, బిరుదు కృష్ణ, మార్కెట్ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కల్లేపల్లి జానీ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ దామోదర్‌రావు, అమిరిశెట్టి తిరుపతి, అబ్బయ్యగౌడ్, ఎం.రవీందర్, పెద్దన్న, రాజలింగం, వెంకన్నపటేల్, చీటి సతీశ్‌రావు, దుగ్యాల సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీ-1 పీవోకు సన్మానం

గోదావరిఖని: ఓసీపీ–1 ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీరించిన రాజశేఖర్‌ను శుక్రవారం టీబీజీకేఎస్ నాయకులు అభినందించారు. ప్రాజెక్టు కార్యాలయంలో కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. నాయకులు నాగెల్లి సాంబయ్య, పింగిలి సంపత్‌రెడ్డి, దేవ శ్రీనివాస్, అల్లం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం ప్రారంభిస్తున్న చందర్

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని పోచమ్మ మైదానం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. శ్రీధర్మశాస్త నిత్యాన్నదాన వేదిక వ్యవస్థాపకులు కొటం బాబు ఆధ్వర్యంలో ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం సాగరిక తిరుపతి–రాణి దంపతులు అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో బాధ్యులు చల్లా రవీందర్‌రెడ్డి, సురేశ్, రాకేశ్, రఘుసింగ్, కార్పొరేటర్లు పెంట రాజేశ్, బాదె అంజలి, గాదం విజయ, నాయకులు జేవీ రాజు, పర్లపల్లి రవి, అచ్చె వేణు, నారాయణదాసు మారుతి పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యం

యైటింక్లయిన్‌కాలనీ: కార్మికుల కుటుంబాలకు గోదావరి నది తాగునీరు సరఫరా చేయడంలో సింగరేణి యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీబీజీకేఎస్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి క్వార్టర్లలో నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలకు మూడు, నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు రావడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం నిత్యావసరాల కోసం నీరు సరిపోవడంలేదని పేర్కొన్నారు. తాగునీటి పైపులైన్ మరమ్మతు చేసేందుకు టెక్నీషియన్లు లేకపోవడంతోనే ఈ సమస్య వచ్చిందన్నారు. రిటైర్డ్ అయిన టెక్నీషియన్ల స్థానంలో నూతనంగా టెక్నీసియన్లను నియమించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సివిల్ అధికారులు స్పందించి తాగునీరు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో..



ధర్మారంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



యైటింక్లయిన్‌కాలనీ: కేక్ కట్ చేస్తున్న నాయకులు



పాలకుర్తి: టీషర్టులు అందిస్తున్న మనాలీఠాకూర్

గోదావరిఖని/కమాన్‌పూర్/పాలకుర్తి:/రామగుండం/ధర్మారం/యైటింక్లయిన్‌కాలనీ: సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఆసుపత్రుల లో పండ్లు పంపిణీ చేశారు.

కులగణన సర్వేలో వివరాల సేకరణ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో ఎం ఏ.అలీం కులగణనలో భాగంగా శాంపిల్ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని సంబంధిత ఎన్యుమరేటర్లకు వివరించారు. ఎంపీవో వేణుమాధవ్ ఉన్నారు.

సింగరేణి వార్తలు

రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలి



పుష్పగుచ్ఛం అందిస్తున్న అధికారులు

గోదావరిఖని: ఆర్జీ–2 ఏరియా ఎస్‌వోటూ జీఎంగా ఎం.రాముడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతీఒక్కరు సహకరించాలని, సంస్థలో ఏరియాను నెంబర్‌వన్‌గా నిలపాలని కోరారు. అధికారులు సంతోష్‌కుమార్, అనిల్‌కుమార్, మురళీకృష్ణ, బుక్యా దేశాయి, సునీత, తిరుపతిరెడ్డి, ఫణీంద్ర పాల్గొన్నారు.

అనధికారిక రికవరీ నిలిపివేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: పేషీట్ నుంచి రూ.500 అనధికార రికవరీ నిలిపివేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 1840 కోడ్ (ఆలయ నిధి) కింద పేషీట్ నుంచి యూనియన్ సభ్యత్వం అనధికారిక రికవరీకి సంబంధించి మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సరైన అనుమతి లేకుండా, 1840 కోడ్ కింద అక్టోబర్ 2024 పేషీట్ నుంచి మేనేజ్‌మెంట్ అనధికారికంగా రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. కార్మికుల విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేసిన లోపానికి సంబంధించి కార్మికుల ఆందోళనలపై తక్షణమే దృష్టిపెట్టాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు తోట నరహరిరావు, ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేశ్, నంది నారాయణ, జనార్దన్‌రెడ్డి, జంగపల్లి మల్లేశ్, తోట భార్గవరావు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఓదెల: సంబరాల్లో ఎమ్మెల్యే తనయుడు గోపి



కాల్వశ్రీరాంపూర్: గిరిజనులతో వేడుక

కాల్వశ్రీరాంపూర్: పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు తన జన్మదిన వేడుకలను కాల్వశ్రీరాంపూర్ మడంల కేంద్రంలో శుక్రవారం చెంచుల నివాసాల్లో జరుపుకున్నారు. అనంతరం ఆయన చెంచులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, ఎంపీడీవో రామ్మోహనా చారి, ఎంపీవో గోవర్ధన్, తహసీల్దార్ ఎండీ వకీల్, పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్‌లు చదువు రాంచంద్రారెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య పాల్గొన్నారు.

ఎలిగేడు: సీఎం, రేవంత్‌రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్‌రావు, మాజీ సర్పంచులు మండిగ రాయనర్సయ్య, అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, బూర్ల సింధూజ, బాలుసాని పర్శరాములుగౌడ్, సింగిరెడ్డి ఎల్లవ్వరాజేశ్వర్‌రెడ్డి, కొండ తిరుపతిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, నాయకులు పెద్ది కుమార్, పోల్సాని పుల్లారావు, బూర్ల వెంకటసత్యం, గొల్లే భూమేశ్, సంపత్, విక్రమ్, దేవరాజ్, జానీ, ముత్యాలు, బాసంపల్లి కొండయ్య పాల్గొన్నారు.

జూలపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక బస్టాండు వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అబ్బాపూర్‌లో కేక్ చేసి చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గందు సంజీవ్, సింగిల్‌విండో చైర్మన్ వేణుగోపాలరావు, మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మన్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు దండె వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్, అబ్బాపూర్‌లో కొమ్మ రాజేశం, సీపెల్లి అంజయ్య, పెద్దిరెడ్డి కిష్టారెడ్డి, జక్కని మల్లేశం పాల్గొన్నారు.

ఓదెల: మండలంలో సీఎం రేవంత్‌రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో పూజలు చేశారు. ఎమ్మెల్యే తనయుడు గోపి సంబరాల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, సీనియర్ నాయకులు చింతిరెడ్డి విజేందర్‌రెడ్డి, చీకట్ల మొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, మాజీ సర్పంచు పుప్పాల శంకర్, బొంగోని రాజయ్యగౌడ్, మహేందర్, చిలుక హరికాంత్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

జూలపల్లి: రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ సూచించారు. మండలంలోని బాలరాజుపల్లెలో ధూళికట్ట సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని విండో చైర్మన్ వేణుగోపాలరావుతో కలిసి ప్రారంభించారు. విండో వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రాజయ్య, డైరెక్టర్ గండుమల్లయ్య, నాయకులు కొమ్మ భూమయ్య, కుంటూరి లచ్చయ్య, సీఈవో రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఐడీకార్డుల పంపిణీ

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని గొల్లవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐడీ కార్డ్స్, బెల్టులను శుక్రవారం ఎంఈవో రాజయ్య అందజేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కవిత, టీచర్ దుగ్యాల శ్రీనివాసరావు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

- **డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండురోజుల ట్రాఫిక్ డ్యూటీ**

పెద్దపల్లిరూరల్: మద్యంసేవించి వాహనం నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జరిమానా విధిస్తూ శుక్రవారం జూనియర్ సివిల్‌జడ్జి మంజుల తీర్పునిచ్చారు. అందులో మోతాదు మించి మద్యం సేవించినట్టు గుర్తించిన ఓ వ్యక్తికి జరిమానాతో పాటు రెండురోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని ఆదేశిస్తూ తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యంసేవించి పట్టుబడ్డ 20మందిని శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి మంజుల రూ.23వేల జరిమానా విధించారని ట్రాఫిక్ సీఐ పేర్కొన్నారు. వారిలో ఎక్కువ మోతాదులో మద్యంతాగిన కమాన్‌పూర్‌కు చెందిన రమేశ్‌కు రూ.500 జరిమానాతో పాటు సామాజిక సేవలో భాగంగా రెండురోజులు ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించాలని ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలిచ్చారు.

- **సదరు ఉత్సవాలను విజయవంతం చేయాలి**

పాలకుర్తి: జిల్లా కేంద్రంలో అఖిలభారత యాదవ మహాసభ, యువజన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించనున్న సదరు ఉత్సవాలను విజయవంతం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ పాలకుర్తి మండల అధ్యక్షుడు మేకల నర్సయ్య యాదవ్ కోరారు. పాలకుర్తి మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక యాదవులతో కలిసి సదరు ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

- **మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సత్కారం**

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా రాగినేడు గ్రామానికి చెందిన సోమ చంద్రయ్య నియమితులు కాగా శుక్రవారం అప్పన్నపేట సింగిల్‌విండో పాలకమండలి సత్కరించింది. సహకార సంఘం చైర్మన్ చింతపండు సంపత్‌తో పాటు డైరెక్టర్లు సత్కరించారు.

- **డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ఒకేసారి నిర్వహించాలి**

గోదావరిఖనిటౌన్: శాతవాహన యూనివర్సిటీలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను ఒకేసారి నిర్వహించాలని శుక్రవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ జి.వరప్రసాద్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రేణికుంట్ల ప్రీతం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.

- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని గుండంకట్ట సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల కోసం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. పట్టణంలోని బస్టాండ్, శాంతినగర్, కొంతంవాడ, క్రిస్టియన్‌కాలనీ, ప్రగతినగర్, అమర్‌నగర్, బందారికుంట, మసీద్, చింతవాడ, తెనుగువాడ, చందపల్లిలో ఉదయం 9గంటల నుంచి 11 వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

మంథనిలో..

మంథని: మంథని, గుంజపడుగు, నాగారం విద్యుత్ ఉపకేంద్రాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజేశ్ తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రాల అత్యవసర మరమ్మతు పనుల దృష్ట్యా సరఫరా ఉండదని పేర్కొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు కాచాపూర్, తేలుకుంట, విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో శనివారం మరమ్మతు పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జూలపల్లి మండల ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ హరీశ్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాన్నం 12 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కమాన్‌పూర్ మండలంలో..

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్, రొంపికుంట విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- **ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

మంథని: మండలంలోని సిద్దపల్లిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. మండలంలోని విలోచవరం గోదావరి నుంచి ఇసుకను అక్రమంగా సిద్దపల్లి గ్రామానికి తరలిస్తున్నారనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లారు. తమను చూసి ట్రాక్టర్‌ను ఆపి డ్రైవర్ పారిపోయినట్లు ఎస్సై పేర్కొన్నారు. అక్కెపల్లి గ్రామానికి చెందిన అశోక్‌గా తెలిసిందని, ట్రాక్టర్ సీజ్ చేసి స్టేషన్‌కు తరలించామని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

- **ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధురాలి మృతి**

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన ముత్యాల పోసాని(90) అనే వృద్ధురాలు శుక్రవారం ప్రమాదవశాత్తు చేత బావిలో పడి మృతి చెందింది. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం వృద్ధురాలి కొడుకు, కోడలు వ్యవసాయ పనులకు వెళ్లారు. వృద్ధురాలు చేత బావి నుంచి నీరు తోడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయింది. కొడుకు ఇంటికి వచ్చి చూసేసరికి బావిలో పడి మృతి చెందింది. మృతురాలి కొడుకు లచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

- **విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ**

పాలకుర్తి: మండలంలోని జయ్యారం ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు శుక్రవారం వార్డెన్ సంపత్‌కుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు.

కాల్వశ్రీరాంపూర్: చలికాలం దృష్ట్యా కాల్వశ్రీరాంపూర్‌లో శుక్రవారం సాంఘిక సంక్షేమ వసతిగృహ విద్యార్థులకు ఇన్‌చార్జి ఏఎస్‌డబ్ల్యూవో సత్యనారాయణ దుప్పట్లు, కాస్మోటిక్స్ బిల్లు, షూస్ పంపిణీ చేశారు.

- **పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ**

పాలకుర్తి: మండల పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుత యాసంగి సీజన్‌లో నూనెగింజల పంట పండించే రైతులకు ఉచితంగా సన్‌ఫ్లవర్ విత్తనాలు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈసాలతక్కళ్లపల్లికి చెందిన లక్ష్మయ్యకు శుక్రవారం నూనెగింజలు అందజేశారు. ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.